


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | ఆదివారం 12, జులై 2026 | సంపుటి :1 సంచిక : 190 | పేజీలు : 8 , వెల.2.00



2 లో..

వియత్నాంలో ఘోర ప్రమాదం..

## భారతీయులతో వెళ్తున్న పర్యాటక బోటు బోల్తా!



2 లో..

## షాబాద్ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు.. సీఐ, ఎస్ఐపై చర్యలు కోరుతూ పిటిషన్..



2 లో..

తెలంగాణ బుల్లెట్

## ట్రైన్స్ హబ్‌గా మారబోతోంది: అశ్వినీ వైష్ణవ్

దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. బుల్లెట్ ట్రైన్స్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు.

సిఎం రేవంత్‌తో ఎమిరేట్స్


# ప్రతినిధుల భేటీ

### విమాన సర్వీసులను పెంచాలని కోరిన సిఎం

హైదరాబాద్,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమిరైట్స్ వైమానిక సంస్థ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్థన్ శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎంతో చర్చించారు. ఎమిరైట్స్ వైమానిక సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సీఎంను మర్యాదపూర్వకంగా ఎమిరైట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కలిశారు. హైదరాబాద్‌లో ఎమిరైట్స్‌ఎ-38 సర్వీసులను ప్రారంభించేందుకు ఈ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుముఖత వ్యక్తం చేశారు. ఎమిరైట్స్ విమాన సర్వీసులను మరిన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణలో మరో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో అక్కడ కూడా ఎమిరైట్స్ ఆపరేషన్స్ కొనసాగించాలని సీఎం సూచించారు. విమాన సర్వీసులకు కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ యూనివర్శిటీలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు స్పాన్సర్‌షిప్‌నకు ముందుకు రావాలని సీఎం కోరారు. ఈ విషయంపై ఎమిరైట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సానుకూలంగా స్పందించారు.





4 లో..

## భారత్ లక్ష్యం యుద్ధం కాదు

ప్రపంచ శాంతి, స్థిరత్వమే మా విధానం

భద్రతకు ముప్పు వాటిల్లినందునే ఆపరేషన్ సిందూర్

అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి జాతికి అంకితం

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టీకరణ

భారత్ లక్ష్యం యుద్ధం కాదని, ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధం కాదని, భారత భద్రతకు ముప్పు వాటిల్లితే దేశం ఎలా స్పందిస్తుందో ప్రపంచానికి చూపించిన చర్య అని వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, భారత్ వ్యతిరేక శక్తులకు అవసరమైన సమయంలో తగిన సమాధానం ఇస్తామని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు.

స్నేహం.. విశ్వాసం.. విలువలే భారత్-

## న్యూజిలాండ్ బంధానికి పునాది



2

న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. నేడు ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యాయని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా( ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు.



2

## షాబాద్ హత్యలపై మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి.. కఠిన చర్యలకు ఆదేశం

సెమీకండక్టర్ రంగంలో మరో

## మైలురాయికి చేరిన తెలంగాణ..



2


సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ (కెమికల్ మెకానికల్ పాలిషింగ్) ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇవాళ (శనివారం) ప్రారంభించారు. జపాన్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చిప్ తయారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది.

## టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దం.. అసలు కారణం



2

## ఇరాన్‌పై వెయ్యి మిస్సైళ్లతో దాడి: డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్..



2

# తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోంది: అశ్వినీ వైష్ణవ్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

: దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. బుల్లెట్ ట్రైన్స్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు.ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ దేశంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. కొంతమంది దీని క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీకి మాత్రమే దక్కుతుంది. నరేంద్ర మోదీ.. బడ్జెట్‌లో తెలంగాణకి నిధులు పెంచారు. యూపీఏ ప్రభుత్వం 800 కోట్ల రూపాయలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తే.. మేము తెలంగాణకు 5000 కోట్ల రూపాయలు ఇచ్చాము' అని అన్నారు.

# స్నేహం.. విశ్వాసం.. విలువలే భారత్-న్యూజిలాండ్ బంధానికి పునాది: మోదీ

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. నేడు ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యాయని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా( ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. భారత్-న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన ప్రయాణాన్ని ఆరంభించేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్‌లోని భారతీయులే కారణమన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్‌చర్చ్ నుంచి క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్‌గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్‌లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు.

# వియత్నాంలో ఘోర ప్రమాదం.. భారతీయులతో వెళ్తున్న పర్యాటక బోటు బోల్తా!

హనోయ్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

వియత్నాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఫు క్వాక్ ద్వీపం( సమీపంలో ఇవాళ (శనివారం) ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పలువురు భారతీయ పర్యాటకులతో ప్రయాణిస్తున్న బోటు సముద్రంలో బోల్తాపడింది. ఈ విషయాన్ని వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం అధికారికంగా ధ్రువీకరించింది. ప్రస్తుతం స్థానిక అధికారులు ఘటనా స్థలంలో ముమ్మరంగా గాలింపు, సహాయక చర్యలు చేపడుతున్నారు.

## రంగంలోకి సహాయక బృందాలు

ఈ ప్రమాదానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు, బోటులో మొత్తం ఎంతమంది పర్యాటకులు ఉన్నారు.. వారి ప్రస్తుత పరిస్థితి ఏమిటన్నది ఇంకా పూర్తిగా తెలియరాలేదు. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమం 'ఆ' లో స్పందిస్తూ.. 'ఓ విషాదకరమైన ఘటనలో, కొన్ని గంటల క్రితం వియత్నాంలోని ఫు క్వాక్ ద్వీపం సమీపంలో పలువురు భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు బోల్తాపడింది. స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నాం' అని పేర్కొంది.

# షాబాద్ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు.. సీఐ, ఎస్ఐపై చర్యలు కోరుతూ పిటిషన్..

రంగారెడ్డి: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

షాబాద్‌లో సంచలనం సృష్టించిన ఆరుగురి హత్య కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ని న్యాయవాది రామారావు ఇమ్మనేని ఆశ్రయించారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన షాబాద్ సీఐ కాంతారెడ్డి, ఎస్ఐ రమేశ్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేశారు.గతంలో బాధితురాలి తండ్రి అనుమానాస్పద మృతిపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినప్పటికీ షాబాద్ సీఐ కాంతారెడ్డి, ఎస్ఐ రమేశ్ తగిన విధంగా స్పందించి, చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించారని న్యాయవాది ఆరోపించారు. ఆ నిర్లక్ష్యమే అనంతరం జరిగిన ఆరు హత్యలకు కారణమైందని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు, పోక్సో బాధితురాలితో సహా ఆరుగురు ప్రాణాలు తీసిన ప్రధాన నిందితుడైన రాజ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీకి రామారావు ఫిర్యాదు చేశారు. కేసు విచారణ వేగవంతం చేసి ఆ సైకో కిల్లర్‌కు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆయన కోరారు

బాధితురాలి కుటుంబంలో మిగిలిన సభ్యులకు తక్షణమే భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వం తరఫున తగిన పరిహారం అందించాలని పిటిషన్‌లో విన్నవించారు. అయితే, ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఈ ఫిర్యాదుపై ఏ విధంగా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. కాగా, షాబాద్ ఘటనలో ఇప్పటికే ఎస్ఐ రమేశ్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

# భారత్ లక్ష్యం యుద్ధం కాదు


ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానం

సముద్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నా

సముద్ర రంగ అభివృద్ధికి ప్రత్యేక మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్

నిఘా వ్యవస్థలతో భారత సాయుధ దళాలను ఆధునికీకరిస్తున్నాం

ఐఎన్ఎస్ మహేంద్రగిరి జాతికి అంకితం: రాజ్‌నాథ్ సింగ్



విశాఖపట్నం: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

భారత నౌకాదళంలో అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి చేరడం దేశ భద్రతకు మరింత బలోపేతం చేస్తుందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని జాతికి అంకితం చేసిన ఆయన.. ఇది భారత నౌకాదళ శక్తిని మరింత పెంచే కీలక అడుగని పేర్కొన్నారు. భారత సముద్ర భద్రతలో విశాఖపట్నం కీలక కేంద్రంగా ఎదిగిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రశంసించారు. దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించామని తెలిపారు. ఐదో తరం ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ టెక్నాలజీతో పాటు అండర్‌వాటర్ టార్పెడో వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కర్నూలును దేశంలో ప్రముఖ డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్స్‌డ్ షిప్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, పూర్తి స్థాయి నిఘా వ్యవస్థలతో భారత సాయుధ దళాలను ఆధునికీకరిస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. కొత్త సాంకేతికత యుద్ధ అవసరాలకే కాకుండా విపత్తుల సమయంలో ఇతర దేశాలకు సహాయం చేయడంలో కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భారత్ లక్ష్యం యుద్ధం కాదని, ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానమని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధం కాదని, భారత భద్రతకు ముప్పు వాటిల్లితే దేశం ఎలా స్పందిస్తుందో ప్రపంచానికి చూపించిన చర్య అని వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, భారత్ వ్యతిరేక శక్తులకు అవసరమైన సమయంలో తగిన సమాధానం ఇస్తామని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. మారిటైమ్ విజన్-2030 అమలులో భాగంగా సముద్ర రంగ అభివృద్ధికి ప్రత్యేక మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. షిప్‌బిల్డింగ్ రంగంలో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నామని, భారత్‌ను ప్రపంచ స్థాయి షిప్‌బిల్డింగ్, మెరిటైమ్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ప్రపంచ స్థాయి మెరిటైమ్ ఎకోసిస్టమ్ నిర్మాణం దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.

# సెమీకండక్టర్ రంగంలో మరో మైలురాయికి చేరిన తెలంగాణ..

హైదరాబాద్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ (కెమికల్ మెకానికల్ పాలిషింగ్) ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇవాళ (శనివారం) ప్రారంభించారు. జపాన్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.చిప్ తయారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశీయంగా సీఎంపీ ప్యాడ్ల తయారీని ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శీధర్ బాబు తెలిపారు.సెమీకండక్టర్ తయారీకి అవసరమైన కీలక సాంకేతికతలను తెలంగాణలోనే అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యాధునిక సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ హబ్ వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశోధన నుంచి నైపుణ్యాభివృద్ధి, ప్రోటోటైపింగ్, చిప్ తయారీ వరకు సమగ్ర సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని మంత్రి శీధర్ బాబు వెల్లడించారు.

# షాబాద్ హత్యలపై మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి.. కఠిన చర్యలకు ఆదేశం

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా షాబాద్, దైవాలగూడలో జరిగిన ఘోర హత్యల ఘటనపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి.. హత్య ఘటనపై కఠిన చర్యలు ఆదేశించారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే మంత్రి సీతక్క రాజస్థాన్ నుంచే సంబంధిత పోలీస్ కమిషనర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితుడిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని, కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన మంత్రి.. వారికి తక్షణ సహాయం అందించాలని సూచించారు. మహిళలు, పిల్లల భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఆమె హెచ్చరించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకూ ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేస్తూ, బాధిత కుటుంబ సభ్యులకు మానసిక, సామాజిక తోడ్పాటు కల్పించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షలో మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.



# టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దం.. అసలు కారణం ఇదేనన్న ఇరాన్..

హైదరాబాద్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఇరాన్ రాజధాని టెహ్రాన్ తూర్పు ప్రాంతంలో శనివారం భారీ పేలుడు శబ్దం వినిపించడంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. పాక్‌దష్త్, ఖియామ్‌దష్త్ ప్రాంతాల ప్రజలు ఈ పేలుడు శబ్దాలను విని దాడులు జరుగుతున్నట్టు భయపడ్డారు. అయితే కొద్దిసేపటికే ఇరాన్ ప్రభుత్వ మీడియా నుంచి స్పష్టత వచ్చింది.ఆ శబ్దాల గురించి ఇరాన్ ప్రభుత్వ మీడియా స్పందిస్తూ.. అది దాడి కాదని స్పష్టం చేసింది. యుద్ధం అనంతరం మిగిలిపోయిన మందుగుండు సామగ్రిని నియంత్రిత పద్ధతిలో నిర్వీర్యం చేస్తున్న సమయంలో జరిగిన పేలుడేనని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ వల్ల ప్రజలకు ఎలాంటి ప్రమాదమూ లేదని, ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు.పేలుడు శబ్దం వినిపించిన వెంటనే దాని మూలం ఏమిటో స్పష్టత లేకపోవడంతో సామాజిక మాధ్యమాల్లో పలు ఊహాగానాలు ప్రచారంలోకి వచ్చాయి . ఇటీవల అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు మళ్లీ మొదలైన నేపథ్యంలో మరో దాడి జరిగిందేమోనని కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వడంతో ఆ సందేహాలకు తెరపడింది.

# ఇరాన్‌పై వెయ్యి మిస్సైళ్లతో దాడి: డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్..

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఘాటైన హెచ్చరిక జారీ చేశారు. తనపై హత్యాయత్నం చేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తే, ఆ దేశంపై క్షిపణుల వర్షం తప్పదని వార్నింగ్



ఇచ్చారు. తాము ఇప్పటికే 1,000 క్షిపణులను సిద్ధం చేసి ఉంచామని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే వేల క్షిపణులతో భారీ ప్రతీకార దాడులు జరుగుతాయని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్' ద్వారా వెల్లడించారు.'నన్ను హత్య చేయాలని ఇరాన్ ప్రయత్నిస్తే భారీ విధ్వంసం తప్పదు. 1,000 క్షిపణులు ఇప్పటికే లక్ష్యాలను గురిపెట్టి సిద్ధంగా ఉన్నాయి. అంతటితోనే ఆగదు. అవసరమైతే మరిన్ని దాడులు జరుగుతాయి. ఇప్పటికే ఈ విషయమై సైన్యానికి ఆదేశాలు అందాయి. ఇరాన్‌లోని అన్ని ప్రాంతాలను ధ్వంసం చేయడానికి అమెరికా సైన్యం సిద్ధంగా ఉంది' అని ట్రంప్ హెచ్చరించారు. తనపై ఇరాన్ హత్యాయత్నం చేసే అవకాశం ఉందని గతంలో కూడా ట్రంప్ ఆరోపించారు . అలాంటి ప్రయత్నం జరిగితే అమెరికా ప్రతిస్పందన అత్యంత తీవ్రంగా ఉంటుందని, ఇరాన్ కీలక సైనిక స్థావరాలపై భారీ దాడులు జరుగుతాయని స్పష్టం చేశారు. కాగా, ఇప్పటికే హోర్ముజ్ జలసంధి, అణు ఒప్పందం వంటి అంశాలపై ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో ఈ హెచ్చరికలు పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసే అవకాశం కనబడుతోంది.

# సకలం చెరువు శిఖలో ఫాతిమా కాలేజీ

## హైడ్రా ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు

## ఎంఐఎంకు కాంగ్రెస్ ఎందుకు కొమ్ము కాస్తోంది

## ఎక్స్ వేదికగా బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి ఆరోపించారు. ఇది ప్రపంచమంతా చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. కళ్లున్నా చూడనట్లు నటిస్తూ ఎంఐఎం తొత్తుగా ప్రభుత్వం వ్యవహరిస్తోదని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు వెంటనే కంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందంటూ బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నేతల కోసం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పరీక్షల తర్వాత కూడా వారికి చెరువు పక్కన కళాశాల కనిపించకపోతే సమస్య కళ్లలో కాదు.. వారి రాజకీయాల్లోనే ఉందని అర్థం చేసుకోవాలన్నారు. మరోవైపు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ రాజకీయ రంగోలి వేయాలనుకుంటే అక్కడ ఫుల్ ట్యాంక్ లెవల్ (ఈ÷ఒ) గీతలు వారి మిత్రులకు అనుకూలంగా మారిపోతున్నాయంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ తనకు అనుకూలంగా వ్యవస్థలను వినియోగిస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కాగా, సకలం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒవైసీ కాలేజీ ఉందనే అంశంపై ఇటీవల రాజకీయంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా బండి సంజయ్ చేసిన పోస్టు.. తెలంగాణ రాజకీయాల్లో మరోసారి దుమారం రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# చాదర్‌ఘాట్ డెకరేషన్ గోదాంలో అగ్నిప్రమాదం

హైదరాబాద్,

హైదరాబాద్ నగరంలోని చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. చాదర్‌ఘాట్ మూసీ నది సమీపంలో ఉన్న ఓ డెకరేషన్ వస్తువుల గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాంలో ప్లాస్టిక్, థర్మాకోల్, బట్టలు వంటి సులభంగా అంటుకునే డెకరేషన్ వస్తువులు భారీగా నిల్వ ఉంచడంతో.. క్షణాల వ్యవధిలోనే మంటలు గోదాం అంతటా వ్యాపించాయి. దట్టమైన పొగతో పాటు మంటలు పెద్ద ఎత్తున పైకి ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. రెండు ్గ÷రిరజన్లు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ్గ÷ర్ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంటలు పక్కనే ఉన్న ఇతర భవనాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రస్తుతం ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం అందుతోంది. పోలీసులు కూడా ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

# దేశద్రోహులకు వైసిపినేత జగన్ వత్తాసు

## రావణ్‌కు మద్దతుపై మండిపడ్డ ఎంపి కలిశెట్టి

అమరావతి,

దేశద్రోహానికి పాల్పడిన రావణ్‌కు ఏ విధంగా మద్దతు ఇస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశద్రోహ శక్తుల తరఫున వాదనలు వినిపించడంపై ప్రజలకు జవాబు చెప్పాలని వైసీపీ నేత సుధాకర్ రెడ్డికి స్పష్టం చేశారు. రాజ్యాంగం, చట్టం, దేవతలపై కనీస గౌరవం లేకుండా మాట్లాడే వారిని వైసీపీ సమర్థించడం సభ్యసమాజం తలదించుకునే చర్యగా ఆయన అభివర్ణించారు. కులాల, ప్రాంతాల మధ్య భేదాభిప్రాయాలు సృష్టించి సమాజాన్ని ఇబ్బంది పెట్టేలా వైసీపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

సోషల్ మీడియా యాక్టివిస్టులకు నెలనెలా ముడుపులిచ్చి, ప్రజాప్రభుత్వంపై బురదజల్లేలా సంఘ విద్రోహ శక్తులను తయారు చేస్తున్నారంటూ వైసీపీ నేతలను విమర్శించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ 'యజ్ఞాన్ని' భగ్నం చేసేందుకు వారు రాక్షసుల్లా ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌మోహన్ రెడ్డి బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని విధ్వంసానికి ఎ÷–లాన్ గీసి, తాడేపల్లి ప్యాలెస్‌కు వచ్చి ప్రెస్ మీట్లు పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బ్రహ్మాండంగా ఉన్నాయని సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా గారే ప్రశంసించారని ఈ సందర్భంగా విజయనగరం ఎంపీ గుర్తు చేశారు. ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమతో పోలీసు అధికారులను ఫోన్లలో బెదిరిస్తూ వారి మనోభావాలను దెబ్బతీస్తున్నారని వైసీపీ నేతల తీరును ఎండగట్టారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చి పులివెందుల ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించకుండా, కేవలం విధ్వంసం సృష్టించడమే ధ్యేయంగా పెట్టుకున్నారంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా, జగన్‌కు గవర్నర్ బంగ్లా కావాలంటూ అధికార దాహం ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తారని చెప్పారు. వైసీపీని జీరో చేసి జగన్ నోరు నొక్కడం ఖాయం అని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు జోస్యం చెప్పారు.

# వైఎస్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని క్విడ్‌ప్రోకో

## సొంత పత్రికుల, ఛానల్‌లకు నిధుల మళ్లింపు

## బ్రాహ్మణి స్టీల్‌కు భూకేటాయింపుల్లో జగన్ హస్తం

## జగన్ తీరుపై మండిపడ్డ కొమ్మారెడ్డి పట్టాభి

అమరావతి,

బ్రాహ్మణి స్టీల్స్ పేరుతో రాయలసీమ యువతకు ఉపాధి ఇస్తాననే భ్రమ కల్పించి భారీ దోపిడీ చేశారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. బ్రాహ్మణి స్టీల్స్‌కు 14 వేల ఎకరాల ప్రజల సొత్తు, ప్రభుత్వ భూమిని కారుచౌకగా కట్టబెట్టారని విమర్శించారు. కేటాయించిన భూములను రూ.350 కోట్లకు తాకట్టు పెట్టి భారీ ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని పరిశ్రమలకు భూ కేటాయింపుల పేరుతో క్విడ్ ప్రోకో ద్వారా జగన్ కోట్లు దండుకున్నారని ఆరోపించారు. రెడ్ గోల్డ్ ఎంటర్‌ప్రైజెస్, ఆర్ఆర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ నుంచి జగతి పబ్లికేషన్స్‌కు రూ.44 కోట్లు, ఇందిరా టెలివిజన్‌కు రూ.30 కోట్లు వెళ్లిన విషయం వాస్తవం కాదా అని పట్టాభి ప్రశ్నించారు. కోట్లు దండుకున్నా బ్రాహ్మణి స్టీల్స్‌లో ఒక్క ఇటుక కూడా పేర్చలేదన్నారు. 2007 జూన్ 10న బ్రాహ్మణి స్టీల్స్ శంకుస్థాపన కార్యక్రమాన్ని జగన్ స్వయంగా నడిపించారని గుర్తుచేశారు. ఓబులాపురం గనుల్లో భారీ అక్రమాలు జరిగాయని సీబీఐ స్పష్టం చేసిందని.. అయినా 2022 ఆగస్టులో ఓబులాపురం గనులపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని జగన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందన్నారు. జగన్ లూటీకి గురైన 14 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కూటమి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందని పట్టాభి వివరించారు. నాడు పరిశ్రమల పేరుతో జగన్ లూటీ చేస్తే.. నేడు పరిశ్రమలను తెచ్చి యువతకు ఉపాధి విప్లవాన్ని తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వమని తెలిపారు.

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

## ఏకంగా 1,677.12 పాయింట్లు పతనం

## దాదాపు 8.4 లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి

ముంబైజులై

పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు దేశీయ స్టాక్ మార్కెట్లను కుదిపేశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో వ్యక్తమైన ఆందోళనల సెగ బుధవారం నాటి ట్రేడింగ్‌లో భారత సూచీలను భారీ నష్టాల్లోకి నెట్టింది. ఉదయం నుంచి ఒడిదుడుకులతో సాగిన మార్కెట్లు, మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా అమ్మకాల ఒత్తిడికి గురై మరింతగా కుప్పకూలాయి. మార్కెట్ ముగిసే సమయానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1,677.12 పాయింట్లు పతనమై 76,503.60 వద్ద స్థిరపడింది. మరోవైపు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ–50 సైతం 516.65 పాయింట్లు నష్టపోయి 23,882.05 వద్ద ముగిసింది. ఉదయం సెన్సెక్స్ 77,816.45 పాయింట్ల వద్ద, నిఫ్టీ 24,259.55 పాయింట్ల వద్ద లాభనష్టాల మధ్య సాధారణంగానే ప్రారంభమయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 77,851.18 వద్ద, నిఫ్టీ 24,300.00 వద్ద ఈరోజు గరిష్ఠాలను తాకాయి. అయితే మధ్యాహ్నం 1:00 గంట దాటిన తర్వాత పశ్చిమాసియా నుంచి వచ్చిన ప్రతికూల వార్తలతో మార్కెట్లు నిలువునా కుప్పకూలాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ ఒకానొక దశలో 76,259.03 పాయింట్ల కనిష్ఠానికి, నిఫ్టీ 23,805.20 పాయింట్ల కనిష్ఠానికి పడిపోయి ఇన్వెస్టర్లలో వణుకు పుట్టించాయి. అమెరికా–ఇరాన్ మధ్య దాడులు, ప్రతిదాడుల నేపథ్యంలో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొనడం ప్రపంచవ్యాప్త మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ సరఫరాకు ఆటంకం కలుగుతుందనే భయాలతో చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇది భారత్ లాంటి దిగుమతులపై ఆధారపడే దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తమైంది.

మార్కెట్లలో అనిశ్చితి నెలకొనడంతో విదేశీ, స్వదేశీ ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకోకుండా షేర్లను విక్రయించి నగదును సురక్షితమైన బంగారం వైపు మళ్లించేందుకు మొగ్గు చూపారు. బుధవారం ముగిసిన ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్, మెటల్, రియల్ ఎస్టేట్ రంగాల షేర్లు భారీగా నష్టపోయాయి. మార్కెట్లు ఒకే రోజు ఈ స్థాయిలో పతనం కావడంతో ఇన్వెస్టర్ల దాదాపు 8.4 లక్షల కోట్ల రూపాయల సంపద కరిగిపోయింది. సెన్సెక్స్, నిఫ్టీ 2శాతం పైగా పడిపోవడంతో రూ. 8.4 లక్షల కోట్ల నష్టం వాటిల్లి ఇండియా విక్స్ 25 పెరిగిపోయింది. ఒకే సెషన్‌లో పెట్టుబడిదారుల సంపద సుమారు రూ. 8.40 లక్షల కోట్లు క్షీణించింది. గత సెషన్‌లోని రూ. 480.20 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్, ఈ సెషన్‌లో రూ. 471.80 లక్షల కోట్లకు పడిపోయింది. ఫలితంగా సెషన్ సమయంలో అస్థిరత తీవ్రంగా పెరిగింది. ఇండియా విక్స్ 24.86 శాతం పెరిగి 14.54కు చేరింది. ఇది పెట్టుబడిదారులలో పెరిగిన ఆందోళనను సూచిస్తోంది. ఇవాళ మార్కెట్ అంతటా కూడా అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఎన్ఎస్ఈలో 2,525 స్టాక్‌లు క్షీణించగా, 694 పురోగమించాయి. 86 స్టాక్‌లు యథాతథంగా ఉన్నాయి. దీంతో, అన్ని ప్రధాన రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ 2.72 శాతం, నిఫ్టీ కెమికల్స్ 2.67 శాతం, నిఫ్టీ సిమెంట్ 2.57 శాతం, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ 2.52 శాతం, నిఫ్టీ బ్యాంక్ 2.51 శాతం, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 2.49 శాతం, నిఫ్టీ ్గ÷నాన్షియల్ సర్వీసెస్ 2.45 శాతం, నిఫ్టీ మీడియా 2.31 శాతం, నిఫ్టీ ఆటో, నిఫ్టీ ఆయిల్ / గ్యాస్ ఒక్కొక్కటి 2.23 శాతం చొప్పున నష్టపోయాయి. సెన్సెక్స్ స్టాక్‌లలో, ఇండిగో 5 శాతం పడిపోయింది. దాని తర్వాత మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలివర్, బజాజ్ ్గ÷నాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మహీంద్రా / మహీంద్రా, ఐటీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ / టూబ్రో, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, భారతి ఎయిర్‌టెల్ ఉన్నాయి. అయితే, సెన్సెక్స్‌లో ట్రెంట్ అతి తక్కువగా ప్రభావితమైన స్టాక్‌గా నిలవడం విశేషం. ఇది 0.20 శాతం స్వల్పంగా తగ్గింది.



# రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల ధర్నా

## కనీస వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ సకర్యాలపై పోరుబాట

విజయవాడ,

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీసవేతనం రూ. 26 వేలతో పాటు పెన్షన్, వైద్యసదుపాయం కల్పించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు ఆందోళనకు దిగారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌ల వద్ద నిరసనలు చేపట్టారు. విశాఖ జగదాంబ జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. విజయవాడ ధర్నాచౌక్ వద్ద ఆందోళన చేపట్టారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు ఆందోళన చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రకటించిన విధంగా జీతాన్ని వెంటనే పెంచి కార్యకర్తలపై రాజకీయ వేధింపులను ఆపాలని కోరారు. ప్రస్తుతం వాడుతున్న నవచేతన యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నిరసన చేపట్టారు.సీ.ఐ.టీ.యు నేత కందారపు మురళి నేతృత్వంలో తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట వేలాది మంది అంగన్వాడి వర్కర్లు తో రిలే నిరాహారదీక్ష చేపట్టారు.అంగన్వాడి వర్కర్ లకు ఈ.ఎస్. ఐ, పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. సంక్షేమ పథకాలు అంగన్వాడి వర్కర్ లకు అందించాలన్నారు. కాగా ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలతో పాటు పెన్షన్, పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు ఈ రోజు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపట్టారు. పేద గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు సేవలంధిస్తున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసనలకు పిలుపిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 55,607 మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు, 48,770 మినీ కేంద్రాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అంగన్‌వాడీలకు రూ.26 వేల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అంగన్‌వాడీల వేతనాలను పీఆర్సీకి అనుసంధానం చేయడంతో పాటు, గుజరాత్ హైకోర్టు తీర్పునకు అనుగుణంగా జీతాలు పెంచాలన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. హెల్పర్ల ప్రమోషన్‌కు 5 ఏళ్ల సీనియారిటీ నిబంధనను రద్దు చేయాలని అన్నారు. అంగన్‌వాడీలకు 'తల్లికి వందనం' సహా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలన్నారు. సిగ్నల్ సమస్యలతో తీవ్ర ఇబ్బంది పెడుతున్న ముఖ గుర్తింపు ఫేస్ యాప్‌ను, పనిభారం పెంచే నవచేతన యాప్‌ను తక్షణమే రద్దు చేయాలి. పెండింగ్‌లో ఉన్న టీఏ, మెయింటినెన్స్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# గృహోపకరణాల యూనిట్ ఏర్పాటు చేయండి

## కుకూ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులతో మంత్రి లోకేశ్

అమరావతి,

రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఏపీ మంత్రి నారా లోకేశ్ దక్షిణకొరియా పర్యటన ఆరోరోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా గృహోపకరణాలు, నీరు, గాలి శుద్ధి పరికరాల సంస్థ కుకూ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులతో మంత్రి భేటీ అయ్యారు. శ్రీసిటీలోని గృహోపకరణాల క్లస్టర్‌లో అంబర్, ఈప్యాక్ డ్యూరబుల్, డైకిన్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ మొదలైనవి సంస్థలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. దేశంలో 40శాతం ఏసీలు, 35శాతం టీవీలు ఆంధ్రప్రదేశ్‌లో తయారవుతున్నాయన్నారు. ఇందుకు అవసరమైన స్కిల్డ్ వర్క్ ఫోర్స్ అందుబాటులో ఉందని వివరించారు. ఇక్కడి నుంచి ఆగ్నేయ, మధ్యప్రాచ్య దేశాలకు ఎగుమతి చేయడం సులభమన్నారు. దక్షిణ భారతదేశంలో ఏసీల వినియోగం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రపంచ వాణిజ్యానికి భారతదేశం ఒక విశ్వసనీయ తయారీ భాగస్వామిగా ఉందని తెలిపారు. ఈ అనుకూలతల దృష్ట్యా ఆంధప్రదేశ్‌లోని శ్రీసిటీలో లేదా తిరుపతిలో.. గృహోపకరణాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలు పరిశీలిస్తామని కుకూ ఎలక్ట్రానిక్స్ హెచ్‌వోడీ చెప్పారు. దక్షిణ కొరియాకు చెందిన ఆటోమోటివ్ పవర్ ఎలక్ట్రానిక్స్, పాసివ్ కాంపొనెంట్స్ తయారీ సంస్థ మోటివ్ లింక్ సీఈవో కిమ్ కి–హాన్ , ఇంటర్నేషనల్ సేల్స్ అండ్ రీసెర్చ్ జనరల్ మేనేజర్ బైద్య శర్మతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు.

# దాడులు చేస్తున్నా కానరాని మార్పులు

## క్లౌడ్ కిచెన్ సెంటర్‌లో కాలం చెల్లిన పదార్థాలు

## దాడుల్లో గుర్తించిన అధికారులు

హైదరాబాద్,

ఎ): హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ క్లౌడ్ కిచెన్‌లో కుళ్ళిపోయిన, గడువు ముగిసిన పదార్థాలతో వంటలు చేస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో తేలింది. వరుస దాడులు చేస్తున్నా పరిస్థితుల్లో మార్పు కానరావడం లేదు. కొండాపూర్‌లోని 'రెబెల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్' అనే క్లౌడ్ కిచెన్ సెంటర్ నుండి ఓవెన్ స్టోరీ, బెహ్రూజ్ బిర్యానీ, ఫాసోస్, స్వీట్ ట్రూత్, వెండీస్, లంచ్‌బాక్స్ వంటి చాలా బ్రాండ్ల పేర్లతో ఆన్‌లైన్‌లో ఫుడ్ డెలివరీ చేస్తున్నారు. అయితే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫుడ్ సేఫ్టీ బృందం ఇక్కడ తనిఖీలు చేసింది. గడువు ముగిసిపోయిన పెరుగు ప్యాకెట్లను, గ్రేవీని అధికారులు గుర్తించారు. ఈ పాడైపోయిన పెరుగుతోనే కస్టమర్ల కోసం మజ్జిగ తయారు చేస్తున్నట్లు కనిపెట్టారు. కిచెన్ పరిసరాల్లోని వాష్ రూమ్‌లు/స్నానాల ప్రదేశాలు చాలా అపరిశుభ్రంగా ఉన్నాయి. అక్కడ పనిచేసే సిబ్బందికి సంబంధించిన హెల్త్ సర్టిఫికెట్లలో మార్చినట్లు అధికారులు గుర్తించారు. అసలు మెడికల్ రిపోర్టులకు, వీరు చూపించిన సర్టిఫికెట్లకు అస్సలు సంబంధం లేదు. ఈ లోపాలు ఉన్న... అక్కడ కొన్ని మంచి పద్ధతులు కూడా కనిపించాయి. వంటల్లో కృత్రిమ రంగులు వాడకపోవడం, వంట చేసేవాళ్లు హెయిర్‌నెట్లు ధరించడం, నూనె నాణ్యతను పరీక్షించడం వంటివి బాగున్నాయి. దీంతో పరిశుభ్రత రేటింగ్‌లో ఈ అవుట్‌లెట్‌కు 100కి 78 మార్కులు వచ్చాయి. అధికారులు గడువు ముగిసిన వస్తువులన్నింటినీ అక్కడికక్కడే పారవేయించారు. లోపాలన్నింటినీ తక్షణమే సరిదిద్దుకోవాలని యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. నకిలీ మెడికల్ సర్టిఫికెట్ల వ్యవహారంపై విడిగా విచారణ జరుపుతామని చెప్పారు. సైబరాబాద్ వ్యాప్తంగా హోటళ్లు, క్లౌడ్ కిచెన్లు, ఇన్‌స్టామార్ట్ గోడౌన్లు, కాలేజీ మెస్‌లలో సీఎంసీ అధికారులు వరుస దాడులు చేస్తున్నారు. ఈ క్రమంలో మరికొన్ని ఘోరాలు బయటపడ్డాయి. రెయిన్‌బో విస్టాస్ రెస్టారెంట్లో ఎలుకల రెట్టలు, కుళ్ళిపోయిన పుట్టగొడుగులు దొరికాయి. మాదాపూర్ శ్రీ చైతన్య, నారాయణ కాలేజీల సెంట్రల్ కిచెన్ పరిసరాల్లో పిల్లి మలం, వీధి కుక్కలు తిరుగుతూ కనిపించాయి. గజులరామారం ఇన్‌స్టామార్ట్ గోడౌన్లో ఎక్స్‌పైరీ అయిపోయిన చీజ్, పెరుగు నిల్వ ఉంచారు. కొంపల్లి రిలయన్స్ స్మార్ట్ బజార్లో గడువు ముగిసిన ప్యాకెట్లు, పురుగులు పట్టేసిన సరుకులు కనిపించాయి. చాలా చోట్ల ఆహార పదార్థాలు తయారుచేసే సిబ్బందికి కనీస వైద్య ధృవీకరణ పత్రాలు లేకపోవడం లేదా గడువు ముగిసిపోవడం వంటి తప్పులు పదే పదే జరుగుతున్నట్లు అధికారులు మండిపడ్డారు.

# మరోమారు అధికార కోసం జగన్‌కు ఛాన్స్ లేదు

## అడిగితే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరు

## కేంద్రమాజీ మంత్రి చింతా మోహన్ కీలక వ్యాఖ్యలు

విశాఖపట్నం,

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మావిగన్‌పై కేంద్రమాజీ మంత్రి చింతా మోహన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మావిగన్ అంటే మామిడి పండు అని అనుకుంటున్నారని జగన్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వచ్చే ఎన్నికల్లో ఇదే అంశంపై జగన్ వెళ్తారంటే అయ్యే పనికాదన్నారు. ఒకే ఒక్క ఛాన్స్ అని జగన్ అడిగితే ప్రజలు ఇచ్చారని.. ఇక ఆయనకు ఎటువంటి ఛాన్స్ ఇవ్వరని వ్యాఖ్యానించారు. జగన్ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని.. ఏదో ఊహించుకొని మాట్లాడుతున్నారని అన్నారు. జగన్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు 11 ఉన్నాయని.. ఎన్నికల ముందు జైలుకు వెళ్తారా? లేదా? అనేది ముందు తెలుసుకోవాలని కేంద్రమాజీ మంత్రి హితవుపలికారు. జయలలితకు ఒక న్యాయం? జగన్‌కు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. 'జగన్ మావిగన్ అంటే నేను తిరుపతి అంటాను.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాజేష్

## సంపాదకీయం...

# కాళేశ్వరం సభలో తేలాల్సిన సత్యం


ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజం. కానీ ఆ విభేదాలకు పరిష్కారం వెతికే వేదికలు కూడా ప్రజాస్వామ్య వ్యవస్థే నిర్దేశిస్తుంది. ప్రజా ధనంతో నిర్మించిన ప్రాజెక్టులు, వాటి విజయాలు–వైఫల్యాలు, వాటిపై వచ్చిన ఆరోపణలు – ప్రత్యారోపణలు వీధుల్లో కాదు, శాసనసభలో చర్చించబడితేనే ప్రజాస్వామ్యానికి నిజమైన గౌరవం లభిస్తుంది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పథకంపై ఉమ్మడి అసెంబ్లీ చర్చకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి చేసిన పిలుపు రాజకీయ ఎత్తుగడ మాత్రమే కాదు; రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య బాధ్యతను గుర్తుచేసే ప్రయత్నంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అత్యంత భారీ నీటిపారుదల ప్రాజెక్టుగా గుర్తింపు పొందింది. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మితమైన ఈ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి ప్రతీకగా ఒకప్పుడు ప్రశంసలు అందుకుంది. అయితే అనంతర కాలంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ నాణ్యత, వ్యయభారం, అప్పులు, సాంకేతిక లోపాలు, పరిపాలనా నిర్ణయాలపై అనేక ప్రశ్నలు తలెత్తాయి. రాజకీయ పార్టీలు తమ తమ వాదనలు వినిపిస్తున్నప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో వాస్తవాలు తెలియజేసే సమగ్ర వేదిక ఇప్పటివరకు ఏర్పడలేదు. ఇలాంటి సమయంలో అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదించడం ప్రజాస్వామ్య సంప్రదాయాలను బలోపేతంచేసే చర్య. ఎందుకంటే శాసనసభ అనేది అధికార –ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు చేసుకునే స్థలం మాత్రమే కాదు; ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించే అత్యున్నత ప్రజా వేదిక కూడా. అక్కడ ప్రతి మాట అధికారిక రికార్డులో ఉంటుంది. ప్రతి వాదనకు ఆధారాలు సమర్పించాల్సి ఉంటుంది. ప్రజలు కూడా ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ఎవరి వాదనలో ఎంత వాస్తవం ఉందో అంచనా వేసే అవకాశం పొందుతారు. ప్రస్తుతం రాజకీయాల్లో మీడియా సమావేశాలు, సోషల్ మీడియా ప్రచారం, రోడ్డు సభలు, భారీ ర్యాలీలు ప్రధాన ఆయుధాలుగా మారాయి. రాజకీయ ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. కానీ వాస్తవాలను నిర్ధారించే ప్రక్రియకు, గణాంకాలను పరిశీలించే అవకాశానికి పరిమితులుంటాయి. అందుకే రాజ్యాంగ నిర్మాతలు శాసనసభను ప్రజాచర్చకు కేంద్రబిందువుగా రూపొందించారు. కాళేశ్వరం వంటి వేల కోట్ల రూపాయల ప్రాజెక్టు విషయంలో కూడా అదే స్ఫూర్తి అనుసరించాలి. ఈ చర్చలో ప్రధానంగా నిలిచే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పననుంచి నిర్మాణంవరకు ప్రతి కీలక నిర్ణయంలో ఆయన నాయకత్వం ఉంది. ప్రాజెక్టును తెలంగాణ గర్వకారణంగా ప్రజల ముందుంచిన ఘనత ఆయనదే అయితే, ఇప్పుడు దానిపై వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పే బాధ్యత కూడా ఆయనదే. ప్రజాస్వామ్యంలో అధికారంలోఉన్నప్పుడు ప్రశంసలు స్వీకరించిన నాయకుడు, ప్రశ్నలు వచ్చినప్పుడు కూడా అదే ధైర్యంతో ప్రజల ముందు నిలబడాలి. తెలంగాణసమాచారం గత కొంతకాలంగా శాసనసభ చర్చలకు దూరంగా ఉండడం, ప్రత్యక్షంగా సభలో వాదనలు వినిపించకపోవడం వంటి విమర్శలు మాజీ ముఖ్యమంత్రిపై ఉన్నాయి. ఆ విమర్శలకు ముగింపు పలికే అవకాశం ఇదే. సభలో పాల్గొని తన ప్రభుత్వ నిర్ణయాలను సమర్థించుకోవడం, సాంకేతిక అంశాలను వివరించడం, ప్రతిపక్ష ఆరోపణలకు సమాధానమివ్వడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచుకోవచ్చు. సభకు దూరంగా ఉండడం కంటే సభలో నిలబడి వాస్తవాలను వివరించడం ప్రజాస్వామ్య నాయకత్వానికి తగిన లక్షణం.

# భారత్ లక్ష్యం యుద్ధం కాదు

### ప్రపంచ శాంతి, స్థిరత్వమే మా విధానం
### భద్రతకు ముప్పు వాటిల్లినందునే ఆపరేషన్ సిందూర్
### అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి జాతికి అంకితం
### కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టీకరణ


**విశాఖపట్నం,**

భారత్ లక్ష్యం యుద్ధం కాదని, ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధం కాదని, భారత భద్రతకు ముప్పు వాటిల్లితే దేశం ఎలా స్పందిస్తుందో ప్రపంచానికి చూపించిన చర్య అని వ్యాఖ్యానించారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, భారత్ వ్యతిరేక శక్తులకు అవసరమైన సమయంలో తగిన సమాధానం ఇస్తామని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. భారత నౌకాదళంలో అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి చేరడం దేశ భద్రతకు మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని జాతికి అంకితం చేసిన ఆయన.. ఇది భారత నౌకాదళ శక్తిని మరింత పెంచే కీలక అడుగని పేర్కొన్నారు. భారత సముద్ర భద్రతలో విశాఖపట్నం కీలక కేంద్రంగా ఎదిగిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రశంసించారు. దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించామని తెలిపారు. ఐదో తరం ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ టెక్నాలజీతో పాటు అండర్‌వాటర్ టార్పెడో వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కర్నూలును దేశంలో ప్రముఖ డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్స్‌డ్ షిప్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, పూర్తి స్థాయి నిఘా వ్యవస్థలతో భారత సాయుధ దళాలను ఆధునీకరిస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. కొత్త సాంకేతికత యుద్ధ అవసరాలకే కాకుండా విపత్తుల సమయంలో ఇతర దేశాలకు సహాయం చేయడంలో కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మారిటైమ్ విజన్–2030 అమలులో భాగంగా సముద్ర రంగ అభివృద్ధికి ప్రత్యేక మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. షిప్‌బిల్డింగ్ రంగంలో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నామని, భారత్‌ను ప్రపంచ స్థాయి షిప్‌బిల్డింగ్, మెరిటైమ్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ప్రపంచ స్థాయి మెరిటైమ్ ఎకోసిస్టమ్ నిర్మాణం దిశగా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. భవిష్యత్తులో యుద్ధాలు కృత్రిమ మేధతో జరుగుతాయని, కానీ దేశం పట్ల ప్రేమ, సుశిక్షితులైన సైనికులు, సమర్థవంతమైన సైనిక సత్తా ఉంటే యుద్ధాలను గెలవవచ్చు అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత రక్షణ, ఏరోస్పేస్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ కొత్త శక్తికేంద్రంగా మారినట్లు ఆయన తెలిపారు. కొత్త టెక్నాలజీలు, సంప్రదాయ విధానాలు ఒకటికి ఒకటి వేరు కాదు అని, ఒకదానిపై ఒకటి ఆధారపడుతాయని, పోటీపడుతాయని, సంప్రదాయ ఎ÷–లాట్‌ఫామ్‌లు లేకుండా.. కొత్త టెక్నాలజీ అసంపూర్ణంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ యుద్ధనౌకలోని 75 శాతానికి పైగా భాగాలు స్వదేశీ సాంకేతికతతో రూపొందించబడ్డాయి. భారతదేశంలోనే వీటిని తయారు చేశారు. భారతదేశ రూపకల్పన సామర్థ్యం, తయారీ నైపుణ్యం, ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం, అలాగే దేశ రక్షణ రంగంలో పెరుగుతున్న స్వదేశీ శక్తికి ఇది సజీవ నిదర్శనమని మంత్రి రాజ్‌నాథ్ అన్నారు. మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని నిర్మించారు. బరాక్, బ్రహ్మోస్ వంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థలతో సముద్రం, గగనతలంలోని లక్ష్యాలను సమర్థవంతంగా ఛేదించే సామర్థ్యం ఈ యుద్ధనౌకకు ఉందని అధికారులు వెల్లడించారు.



అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట



# 2027 వన్డే వరల్డ్ కప్‌లో ఓపెనర్‌గా వైభవ్?

టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఇటీవల అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ ఘనత సాధించిన అనంతరం వైభవ్ సూర్యవంశీని కేవలం టీ20లకే పరిమితం చేయకుండా వెంటనే వన్డే జట్టులోకి కూడా తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. రాబోయే 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి వైభవ్ సూర్యవంశీని ఓపెనర్‌గా బరిలోకి దించాలనే సరికొత్త చర్చకు మాజీ క్రికెటర్లు తెరలేపారు. భారత మాజీ క్రికెటర్ ఎల్.శివరామకృష్ణన్ దీనిపై స్పందిస్తూ.. ఈ యువ ఆటగాడికి విశ్రాంతి ఇవ్వడం కంటే నిరంతరం ఆడే అవకాశం కల్పించాలని ఆయన సూచించారు. అలా చేయడం వల్ల వైభవ్ సూర్యవంశీకి వివిధ రకాల పిచ్‌లు, పరిస్థితులపై అవగాహన రావడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో తప్పుల నుంచి నేర్చుకునే అనుభవం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇంగ్లాండ్ జట్టుతో మాంచెస్టర్ వేదికగా రెండో టీ20 మ్యాచ్‌లో కేవలం 15 ఏళ్ల 99 రోజుల వయసులోనే భారత్ తరఫున అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ.. అతి చిన్న వయస్సులో అంతర్జాతీయ క్రికెట్ ఆడిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్ లో వైభవ్ కేవలం 10 బంతుల్లో 2 సిక్సర్ల సాయంతో 14 పరుగులు చేసి తన దూకుడును ప్రదర్శించాడు. తాను కూడా 1983లో వెస్టిండీస్‌పై కేవలం 17 ఏళ్ల వయస్సులోనే టెస్ట్ అరంగేట్రం చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న శివరామకృష్ణన్.. జట్టు యాజమాన్యం వైభవ్ సూర్యవంశీపై నమ్మకం ఉంచినప్పుడు అతనికి తగినన్ని అవకాశాలు ఇవ్వాలని సూచించారు. యువ ప్లేయర్‌ను జట్టులోకి తీసుకుని.. ఆ తర్వాత వెంటనే విశ్రాంతి ఇవ్వడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని.. వైభవ్ సూర్యవంశీకి ఇప్పుడు విశ్రాంతి అవసరం లేదని.. ఏడాది పొడవునా ఆడిస్తూనే ఉండాలని శిమరామకృష్ణన్ సూచించారు. ఓ బ్యాటర్ గా వైభవ్ సూర్యవంశీకి బౌలర్ల తరహాలో వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లేదా ఫిట్నెస్ సమస్యల లాంటివి ఉండవని.. ఎక్కువ సమయం క్రీజులో గడపడం వల్ల అతని ఏకాగ్రత పెరుగుతుందని శివరామకృష్ణన్ పేర్కొన్నారు. వైభవ్ సూర్యవంశీ రాబోయే 20 ఏళ్ల పాటు భారత క్రికెట్‌కు ఉపయోగపడే ఓ గొప్ప పెట్టుబడి అంటూ కొనియాడారు.






# వైభవ్ వన్డే ప్రపంచకప్ కూడా ఆడాలి

## వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు

క్రికెట్‌లో హ్యాట్రిక్ తీయడమే సంచలనం. వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లే గొప్ప ఘనత. అలాంటిది నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీస్తే.. అది కూడా గేమ్ ఛేజింగ్ ఓవర్ అయిన ఆఖరిదైతే.. ఆ అనుభూతిని మాటల్లో వర్ణించలేం. అలాంటి అరుదైన ఫీట్‌ను శ్రీలంక ఆల్‌రౌండర్ డసన్ షనకా సాధించాడు. అగ్రరాజ్యం అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో ఈ డబుల్ హ్యాట్రిక్ ఫీట్ సాధించాడు. వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసి మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో ఈ ఘనతను అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. ఈ సంచలన ప్రదర్శనతో తన జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ టోర్నీలో సియాటిల్ ఆర్కాస్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న డసన్ షనక.. టెక్సాస్ సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సియాటిల్ ఆర్కాస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 121 పరుగులు చేసింది. కెమరూన్ గానన్ 21 బంతుల్లో 20 పరుగులు చేసి జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

## మాజీ క్రికెటర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి వన్డే ప్రపంచకప్ 2027లో కూడా ఆడే అవకాశం ఇవ్వాలని మాజీ క్రికెటర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్ అన్నారు. విశ్రాంతి ఇవ్వకుండా వరుసగా మ్యాచ్‌లు ఆడించాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు సూచించారు. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా శనివారం మాంచెస్టర్ వేదికగా జరిగిన రెండో టీ20తో వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. తద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన అతిపిన్న భారత ఆటగాడిగా వైభవ్ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 37 ఏళ్ల రికార్డ్‌ను 15 ఏళ్ల వైభవ్ బద్దలు కొట్టాడు. అయితే తన అరంగేట్రాన్ని వైభవ్ ఘనంగా మార్చుకోలేకపోయాడు. 10 బంతుల్లో 2 సిక్స్‌లతో 14 పరుగులే చేసి స్టంపౌట్‌గా వెనుదిరిగాడు. తాజాగా వైభవ్ సూర్యవంశీ గురించి మాట్లాడిన శివరామకృష్ణన్.. వన్డే ప్రపంచకప్‌లో ఆడించాలనే కొత్త డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో టీమిండియా మ్యాచ్ విన్నర్‌గా ఎదుగుతాడని జోస్యం చెప్పాడు. విఫలమైనా అతనికి వరుసగా అవకాశాలు ఇవ్వాలని, విశ్రాంతి పేరిట పక్కన పెట్టవద్దని సూచించాడు. 'వైభవ్ సూర్యవంశీని ఆడించాలని నిర్ణయించుకున్న తర్వాత.. అతనికి తగినన్న అవకాశాలు ఇస్తూనే ఉండాలి. రాబోయే 20 ఏళ్ల పాటు భారత క్రికెట్‌కు అతను ఒక పెద్ద పెట్టుబడిగా మారుతాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అతనికి పూర్తి మద్దతు ఇవ్వాలి. కొన్ని మ్యాచ్‌ల్లో అతను సరిగ్గా ఆడకపోయినా.. అతన్ని జట్టు నుంచి తొలగించకూడదు. అంతేకాకుండా వైభవ్‌కు విశ్రాంతి ఇవ్వాల్సిన అవసరం లేదు. బౌలర్లకు అవసరమైనంత ఫిట్‌నెస్ బ్యాటర్లకు అవసరం లేదు. అతన్ని ఏడాది పొడవునా ఆడిస్తూనే ఉండాలి. ఎక్కువ మ్యాచ్‌లు ఆడటం, బ్యాటింగ్ చేయడం వల్ల అతని మానసిక బలంతో పాటు ఏకాగ్రత పెరుగుతుంది. వైభవ్ సూర్యవంశీ టీ20 ఫార్మాట్‌లో బాగా రాణిస్తే.. అతనికి 50 ఓవర్ల ప్రపంచకప్‌లో కూడా తప్పకుండా అవకాశం ఇవ్వాలి. అతను వైట్‌బాల్ క్రికెట్‌లో భారత ప్రధాన మ్యాచ్ విన్నర్‌గా ఎదుగుతాడు.'అని శివరామకృష్ణన్ జోస్యం చెప్పాడు.

# ఖమ్మంలో అరుదైన సంగీత విన్యాసం...

## నేడు భక్త రామదాసు కళాక్షేత్రంలో

### 15 గంటల 'సుదీర్ఘ గానలహరి'



ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రం వేదికగా ఆదివారం ఒక అద్భుతమైన సంగీత కార్యక్రమం "మళ్లీ మళ్లీ ఇది రాని రోజు" నిర్వహించబడనుంది . స్వరమధురిమ కల్చరల్స్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమం సంగీత ప్రపంచంలో సరికొత్త చరిత్రకు నాంది పలకనుంది . ఈ సందర్భంగా స్వరమధురిమ కల్చరల్స్ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్ మాట్లాడుతూ, "తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 9 అంతర్జాతీయ రికార్డులను తన ఖాతాలో వేసుకోబోతున్న మొట్టమొదటి పురుష గాయకుడు శ్రీ వి వి రెడ్డి గాత్రంతో ఈ కార్యక్రమం ఉదయం 6:00 నుండి ప్రారంభమై రాత్రి 10:00 వరకు జరుగును . ఆయనతో పాటు మరో 20 మంది గాయనీమణుల మధుర స్వరాలతో 15 గంటల పాటు ఏకధాటిగా 150 అత్యుత్తమ సినీ గీతాలను వినిపించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని సంగీత ప్రపంచంలో ఇదొక సుదీర్ఘ గానలహరిగా నిలిచిపోతుంది," అని తెలిపారు . సంగీతాభిమానులు , ప్రేక్షక దేవుళ్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మార్కపూడి నాగభూషణం (గౌరవ సలహాదారు స్వరమధురిమ కల్చరల్స్ ) నందిగామ రాజ్ కుమార్ జానీ ( చైర్మన్ , చీ7 స్టూడియోస్ ) దేవపంగు ఫణి (అధ్యక్షులు , సిరివెన్నెల కల్చరల్ ఈవెంట్స్ ) భీక్షం ( సీనియర్ గాయకుడు ) , శ్రీకాంత్ కన్నా (కోలాట బృందం) , అద్దంకి నరసింహారావు (జానపద కళాకారుడు) మరియు ఇతర సంగీత కళాకారులు పాల్గొన్నారు .

# ఆంజనేయ స్వామి దేవాలయంలో కొబ్బెరపీచు సంచుల పంపిణీ ;

## - ప్లాస్టిక్ కవర్లు వద్దు, పర్యావరణము ముద్దు ;



ప్లాస్టిక్ వినియోగం మనిషి నిత్య జీవితంలో భాగమైపోయిందని దాని నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చిన భక్తులకు కొబ్బరి పీచుతో తయారైన సంచులను అందించారు ఈ విషయమై ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్రమాదకరమని తెలిసినా వాడకం తగ్గడం లేదనీ ఆవేదన వ్యక్తంచేశారు. ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా కట్టడి మాత్రం సాధ్యపడటం లేదు. అవగాహన కలిగిన విద్యావంతులూ ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు నిత్యం వినియోగించడం కలవరపెడుతోంది.నేల, నీరు, గాలిని కలుషితం చేస్తూ ప్లాస్టిక్ అత్యంత ప్రమాదకరంగా మారింది. క్లోరినేటెడ్ ప్లాస్టిక్ వల్ల మట్టిలో విష రసాయనాలు చేరి, భూగర్భ జలాల్లో కలిసి మానవాళి, ప్రాణికోటికి హాని చేస్తున్నాయి. ఏటా పక్షులు, చేపలు, జంతువులు ప్లాస్టిక్ వల్ల చనిపోతున్నాయి. అంతరించిపోతున్న ప్రాణుల్లో దాదాపు 700 జాతులు ప్లాస్టిక్ వల్ల ప్రభావితమైనట్లు గుర్తించారు.మైక్రోప్లాస్టిక్లు భూమి అంతటా చేరిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా తాగునీటిలో, అంటార్కిటిక్ సముద్రపు మంచులో, లోతైన సముద్రపు కందకాలలో నివసించే జంతువులలో కూడా ఇవి ఉన్నట్లు కనుగొన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల 60 లక్షల మంది మరణాలకు కారణమవుతున్నట్టు అంచనా.ప్లాస్టిక్లో ఉండే బిస్ఫెనాల్-ఎ (బి.పి.ఏ) అనే రసాయనం మనుషులతో పాటు అన్ని జంతువులలో హార్మోన్ వ్యవస్థలపై తీవ్ర దుష్ప్రభావం చూపి, మగజాతిలో వీర్యకణాల ఉత్పత్తిని, ఆడజాతిలో గర్భధారణ అవకాశాలను తీవ్రంగా కృంగదీస్తుందని పరిశోధనలు నిరూపించాయి. ప్లాస్టిక్ నీటి క్యాన్స్‌తో ప్రాణం తీసేంత ముప్పు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.భోజనశాల, వంటశాలల వ్యర్థాలను ప్లాస్టిక్ సంచులలో నింపి వదిలివేసినప్పుడు ఆ వ్యర్థాలతో పాటు తిన్న కుక్కలు, పిల్లులు, పశువుల పొట్ట, ప్రేగులలో ఉండలుగా చుట్టుకొని జీర్ణవ్యవస్థకు అడ్డంగా మారి అజీర్తిని, కడుపు ఉబ్బరాన్ని కలిగించి వాటి ప్రాణాలు కోల్పోతున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో పరిశీలన నిర్వహించిన సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపీకృష్ణ

స్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా సిద్ధిపేట పట్టణ పరిధిలోని పలు పోలింగ్ బూత్‌లను సిద్ధిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపీకృష్ణ సందర్శించి, బి ల్ వో లు మరియు బిఎల్ఎపనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరగాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించబడేలా బి ల్ వో లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఇంటింటికీ వెళ్లి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని కోరారు.అలాగే బి ల్ ఏ లు కూడా ప్రతి ఓటరును సంప్రదించి, ఎవరి పేరు అన్యాయంగాతొలగించబడకుండా, అర్హులైన కొత్త ఓటర్ల పేర్లు తప్పకుండా నమోదు అయ్యేలా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఎంతో విలువైనదని,స్ ఐ ఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా అవకతవకలకు తావు లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములై అవసరమైన పత్రాలు సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.వైస్ చైర్మన్ వంశీ,2 వ వార్డ్ ఇన్చార్ బి ల్ ఏ ఇంఛార్జి లు రాజిరెడ్డి,కావేరి శ్రీ పద్మ,శ్రీభవాని, గురుముక్, అజ్మత్.జానారెడ్డి,శ్రీనువర్,నాగరాజు, శ్రావణ్ పాల్గొన్నారు..



# ఆయిల్ పామ్ తోటల సాగుకు ప్రోత్సాహం

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

ఆయిల్ పామ్ తోటల సాగుకు ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 2000 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటల సాగును లక్ష్యంగా నిర్ణయించామని, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఇటిక్యాల మండలం, బీచుపల్లి వద్ద ఉన్న తెలంగాణ రాష్ట్ర నూనె ఉత్పత్తి సహకార సంఘం ద్వారా రైతులకు అవసరమైన మొక్కలను సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు 57 మొక్కలను నాటుకోవచ్చని, ప్రతి మొక్క ధర రూ.193 కాగా ఇందులో రైతులు కేవలం రూ.20 చొప్పున చెల్లిస్తే సరిపోతుంది. తోటల్లో ఐదు హెక్టార్ల వరకు ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందు సేద్య పరికరాలు ఏర్పాటు చేసుకోవడానికి 90 శాతం సబ్సిడీ అందజేయడం



జరుగుతుందన్నారు. బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన 1777 మంది రైతులు 7164.72 ఎకరాల్లో ఇప్పటివరకు ఆయిల్ పామ్ తోటలను సాగు చేశారన్నారు. ఇందులో 2014.53 ఎకరాల్లో 349 మంది రైతులకు 4619.64 టన్నుల దిగుబడి రాగా రూ.100267169 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఆయిల్ పామ్ తోటల సాగుకు దరఖాస్తు చేసుకునే రైతుల సాగు భూమి, విద్యుత్ సదుపాయం, నీటి లభ్యతను ముందుగా క్షేత్రస్థాయిలో ఉద్యానవన శాఖ అధికారులు పరిశీలించడం జరుగుతుందన్నారు. ముందుగా దరఖాస్తు చేసుకునే రైతులకు ప్రాధాన్య క్రమంలో క్షేత్ర పరిశీలన పూర్తయ్యాక మొక్కలను అందించడం జరుగుతుందని తెలిపారు. బిందు సేద్య సౌకర్యం ఏర్పాటు చేసుకోవడానికి కూడా దరఖాస్తులు అందజేస్తే పరికరాలను మంజూరు చేస్తారన్నారు. రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తులను పొంది పూరించాక అవసరమైన డాక్యుమెంట్లను జతపరిచి ఇవ్వాలన్నారు. మొక్కల ఖరీదుకు సంబంధించి రైతుల వాటాగా చెల్లించాల్సిన డబ్బులు డిహెచ్ఎస్ఓ గద్వాల. పేరున మాత్రమే డిడి తీసి ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు రాజ్ కుమార్, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి 8977714301, గద్వాల ధరూర్ మల్దకల్ మండల రైతులు ఉద్యాన అధికారి రాజశేఖర్ 8977714295, అలంపూర్ మానవపాడు ఉండవెల్లి వడ్డేపల్లి ఇటిక్యాల ఎర్రవల్లి రైతులు ఉద్యాన అధికారి ఇమ్రాన్ 8977714296, ఐజా గట్టు కేటీ దొడ్డి రాజోలి మండలాలకు చెందిన రైతులు సంబంధిత ఉద్యానాధికారి మహేష్ 8977714297 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# సమాజం మార్పు చెందాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది ...

**25 ఏళ్లు కష్టపడి చదివితే 75 ఏళ్లు సుఖంగా జీవించటానికి సాధ్యమవుతుంది .**

**ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదువుతేనే బంగారు భవిష్యత్తు ఉంటుంది.**

**అన్ని దానాల కన్నా... గొప్పదానం విద్యాదానం...**



ప్రభుత్వ బాలుర ఉన్నంత పాఠశాలకు 5 లక్షల రూపాయలు ఎమ్మెల్యే గారి చేతులు మీదుగా విరాళం పూర్వ విద్యార్థి మహేశ్వర్ రెడ్డి గారు పాఠశాల ప్రిన్సిపాల్ అందజేశారు ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వం బాలుర ఉన్నత పాఠశాల లో నందు పాఠశాల పూర్వ సంగాల మహేశ్వర్ రెడ్డి గారు పాఠశాల అభివృద్ధి కొరకు తన వంతుగా ఐదు లక్షల రూపాయలు చెక్కును విరాళం ప్రకటించిన సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే కి పాఠశాల ప్రిన్సిపాల్, వార్డ్ కౌన్సిలర్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా సంగాల మహేశ్వర్ రెడ్డి సి.ఎ గారు పాఠశాల పూర్వ విద్యార్థి 5 లక్షల రూపాయల చెక్కును పాఠశాల ప్రిన్సిపాల్ కు అందజేశారు. అదేవిధంగా పాఠశాలలోని బాత్రూం నిర్మాణానికి నా కృషి చేస్తానని తెలపారు.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.గద్వాలలో ప్రభుత్వ బాలుర పాఠశాల ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన పాఠశాల ఈ పాఠశాలలోని ఎంతోమంది విద్యార్థులు చదువుకొని ఇప్పుడు ఉన్నత స్థాయిలో వివిధ ప్రభుత్వ రంగాల ఉద్యోగాలలో స్థిరపడ్డారు అని తెలపారు.ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన సంగాల మహేశ్వర్ రెడ్డి సి ఎ చార్టెడ్ అకౌంటెంట్ పనిచేస్తున్నారు. తనవంతుగా పాఠశాల అభివృద్ధికి కొరకు 5 లక్షల రూపాయలు ఇచ్చినందుకు వారికి హృదయపూర్వక శు భాకాంక్షలు.ప్రైవేట్ కార్పొరేటర్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడం జరుగుతుంది. విద్యార్థులకు విద్యతోపాటు ఇంగ్లీష్ విద్యను మరియు కంప్యూటర్ నైపుణ్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థిని సద్వినియోగం చేసుకొని చేసుకుని ఉపాధ్యాయులు చెప్పి పాఠాలను మంచిగా విని దానికి ప్రతిఫ సాధించిన మంచి ఫలితం వచ్చినప్పుడే ఆ ఉపాధ్యాయుడు ఎంతో సంతోషపడతాడని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. మీరు కూడా ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని మంచిగా చదువుకుంటే భవిష్యత్తులో వివిధ రంగాల ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి మీ చదువుకున్న పాఠశాలకు అభివృద్ధి కోసం కృషి చేయాలి అని పేర్కొన్నారు. ప్రభుత్వ బాలుర పాఠశాల పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు.

సంగాల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. మాదే సంగాల గ్రామంలోని సామాన్య నిరుపేద కుటుంబం లో మా తల్లిదండ్రులకు నేను నాలుగో సంతానం అయినా కూడా కష్టపడి మమ్మల్ని చదివించడం జరిగింది. మా గ్రామంలో పాఠశాల చదువుకొని ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ బాలుర చదువుకోవడం జరిగింది. చదువుకోవడం వల్ల నేడు రాష్ట్రంలో సి ఎ చార్టెడ్ అకౌంటెంట్ గా పనిచేయడం జరుగుతుంది. నేను చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలని పాఠశాలను మరింత అభివృద్ధి చేయాలని ఆలోచనతో నేడు 5 లక్షల రూపాయలు పాఠశాల అభివృద్ధికి నా వంతుగా ప్రకారం చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ గారి మాట్లాడినప్పుడు పాఠశాలలో ఉన్న బాత్రూం సమస్యలు కూడా నా సహచర మిత్రులతో సమాచారాలతో వాటిని కూడా నిర్మాణం చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి చిన్న వయసులోనే చదువుకోవాలి చదువుకోవడం వల్లనే మంచి బంగారు భవిష్యత్తు ఉంటుంది విద్యార్థి చిన్నప్పటి నుంచి ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యాన్ని నెరవేర్చుకునే విధంగా చదువుకోవడం వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయి కి ఎదగడానికి సాధ్యమవుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, కౌన్సిలర్స్ బంగి ప్రియాంక సుదర్శన్, రామలింగేశ్వర కాంప్లే, చంద్రశేఖర్, జిల్లా సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ నరహరి గౌడ్, పూడూరు కృష్ణ, నాయకులు మహేశ్వర్ రెడ్డి గోవిందు ధర్మనాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చిరు, రిటైర్డ్ ఎంఈఓ, గద్వాల ఎంఈఓ, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# పెద్దమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పెద్దమ్మ తల్లి దీవెనలతో వర్షాలు కురవాలి

## రాష్ట్రంలో కాలం తెచ్చిన తరువు కాదు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి వారోత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలన్నారు. పెద్దమ్మ తల్లి దయతో వర్షాలు కురవాలని కోరుకున్నాను అన్నారు. రాష్ట్రంలో కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కృత్రిమ కరువు రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయిల్ ఫామ్ సాగుతూ రైతులకు సుస్థిర ఆదాయం ఒకప్పుడు తిమ్మాయపల్లిలో తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, కానీ నేడు కాలేశ్వరం జలాలతో ఈ ప్రాంత బంగారు పంటలతో కలకల్లాడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు నరమేటా ఫ్యాక్టరీ ద్వారా అద్భుతమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఏడాదికి 12 వేల రూపాయలు జీతం వస్తే, ఆయిల్ ఫామ్ రైతులకు ప్రతి 20 రోజులకు ఒకసారి చొప్పున ఏడాదికి 15 సార్లు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆయిల్ ఫామ్స్ సాగును మరింత పెంచుకోవాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి మూర్ఖపు పట్టుదలను వీడి వెంటనే కాళేశ్వరం మోటర్లను ఆన్ చేసి ఈ కరువు కాలంలో గోదారి జలాలను పారించేలా ఆ పెద్దమ్మ తల్లి ఆయనకు సద్బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు ముదిరాజ్ సంఘ కులస్తులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,బి ఆర్ ఎస్ వి నాయకులు పాల్గొన్నారు.



## కరాలపాడు లో ప్రపంచ జనాభా దినోత్సవం పై అవగాహన

### వైద్యాధికారి బురహాన్ సయ్యద్, సిబ్బంది



**పిడుగురాళ్ల,(అర్జున్ సమాచారం ప్రతినిధి )**

పిడుగురాళ్ల మండలం కరాలపాడులో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కరాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ బురహాన్ సయ్యద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, తల్లి - శిశు ఆరోగ్యం కోసం ప్రతి ప్రాసవానికి మధ్య కనీసం 2-3 సంవత్సరాల విరామం పాటించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉచితంగా అందుబాటులో ఉన్న కుటుంబ నియంత్రణ, బర్త్ స్పెసింగ్ పద్ధతులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్యవివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, చిన్న వయసులో గర్భధారణ వల్ల రక్తహీనత, ప్రసవ సమస్యలు, తక్కువ బరువుతో శిశువుల జననం అంటే ప్రమాదాలు పెరుగుతాయని వివరించారు. బాల్యవివాహాలను అరికట్టి, బాలికల విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అవగాహనా సదస్సు



**అర్జున్ సమాచారం జులై 11 జగిత్యాల ప్రతినిధి ::**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ూ×= పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి దీ=ూ పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి ,దీ=ూ పార్టీ శాసన మండలి ఉప నాయకులు ఎమ్మెల్సీ ూ. రమణ ,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , కోరుట్ల శాసన సభ్యులు సంజయ్ , మాజీ తొలి జగిత్యాల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గారు మరియు వివిధ హోదాలో పాల్గొన్నారు..

## వెయ్యి కిలోమీటర్లు ప్రయాణం



**అర్జున్ సమాచారం జులై 11జగిత్యాల ప్రతినిధి ::**

పాతికేళ్ల క్రితం తీసుకున్న రూ. 25 వేల అప్పు తీర్చేందుకు..గూగుల్ సాయంతో వెతికి.. కేరళ నుంచి జగిత్యాల జిల్లాకు వచ్చిన స్నేహితుడు 25 ఏళ్ల క్రితం తీసుకున్న అప్పు తీర్చేందుకు కేరళ నుంచి వెయ్యి కిలోమీటర్లు ప్రయాణించిన మహ్మద్ ఇస్మాయిల్ సౌదీలో కలిసి పనిచేసిన ధర్మపురికి చెందిన ఎడ్ల లచ్చన్న వద్ద అప్పు తీసుకున్న ఇస్మాయిల్ చిరునామా, ఫోన్ నంబర్ లేకపోయినా గూగుల్ మ్యాప్స్, స్థానికుల సహాయంతో లచ్చన్న ఇంటిని గుర్తించిన ఇస్మాయిల్ప్రస్తుతం గల్ఫ్‌లో ఉన్న లచ్చన్నతో ఫోన్‌లో మాట్లాడి రూ.25 వేల అప్పును కుటుంబ సభ్యులకు అందజేసిన ఇస్మాయిల్ఇన్నేళ్ల తర్వాత కూడా అప్పు తీర్చిన మిత్రుడి నిజాయితీని అభినందించిన లచ్చన్నసమాజంలో ఇంకా మానవత్వం, స్నేహానికి విలువ ఉందని చాటిన ఘటన

## ఓటరు జాబితా సవరణపై ప్రజలకు అవగాహన కల్పించిన కాంగ్రెస్ నాయకులు

మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో శనివారం మాజీ ఎంపీటీసీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ డైరెక్టర్ మంచినీళ్ల దుర్గయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పర్సవేణి నగేష్ యాదవ్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే ప్రతి అర్హులైన ఓటరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడంతో పాటు, అవసరమైన సవరణలు సకాలంలో చేయించుకోవాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు. సమయం తక్కువ ఉంది కాబట్టి ప్రతీ ఒక్కరు ఎస్ ఐ ఆర్ ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ రవీందర్, మల్లయ్య తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఏసీపీ ఎం. రమేష్





**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 11:**

విద్యార్థులు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని, సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని మంథని పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మంథని గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ, పిల్లలను సరైన మార్గంలో తీర్చిదిద్దే బాధ్యతలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. చిన్నప్పటి నుంచే మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని పిల్లలకు అలవర్చాలని సూచించారు. పిల్లలు ఇంటి నుంచి వెళ్లిపోతామంటూ లేదా అఘాయిత్యాలకు పాల్పడతామంటూ బెదిరించినా భయపడకుండా ప్రేమతో పాటు క్రమశిక్షణతో వారిని సరైన దారిలో నడిపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతిరోజూ పిల్లలతో మాట్లాడడం, వారి స్నేహితుల వర్గం, మొబైల్ ఫోన్ వినియోగం, సామాజిక మాధ్యమాల వినియోగంపై నిరంతరం పర్యవేక్షణ అవసరమని తెలిపారు. తల్లిదండ్రుల అప్రమత్తత, ప్రేమ, మార్గదర్శకత్వంతోనే పిల్లలను చెడు అలవాట్ల నుంచి కాపాడవచ్చని పేర్కొన్నారు. మత్తు పదార్థాల అలవాటు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాలను అవసరమైన మేరకే వినియోగించాలని, అధిక వినియోగం వల్ల చదువుపై ఏకాగ్రత తగ్గడంతో పాటు మానసిక ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, నకిలీ వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత బ్యాంకు వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ వెల్లడించవద్దని, అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు లేదా సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో చదువుకుని సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్ఐ, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతి విజయానికి భూ రీ-సర్వేనే కీలకం

### -రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలి: కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశం

భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వే ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం ఐడిఓసి కార్యాలయం నుండి భూ రీ-సర్వే, భూ భారతి, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, హైదరాబాద్ నుండి రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సెక్రటరీ రాజీవ్ గాంధీ హనుమంతు, గృహనిర్మాణ శాఖ డైరెక్టర్ విపి గౌతం తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి




లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని, రెండవ విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో గుడిసెలను గుర్తించిన వాటిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతివిద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలపై ప్రత్యేక సమన్వయంతో ముందుకు సాగుతున్నామని, భూ రీ-సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ పాల్గొన్నారు.

7

హైదరాబాద్

ఆదివారం,
12 జులై 2026

PRGI NO: TGTEL/25/A5514

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక







# జాన్వీ కపూర్ పాత్రపై వచ్చిన విమర్శలకు చెక్ .. ఎడిటింగ్‌తో మంచి స్పందన!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన 'పెద్ది' థియేటర్లలో ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా తాజాగా ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతూ మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. అయితే ఈసారి సినిమా కథతో పాటు జాన్వీ కపూర్ పాత్రకు సంబంధించిన మార్పులు చర్చనీయాంశంగా మారాయి. సినిమా థియేటర్లలో విడుదలైన సమయంలో జాన్వీ కపూర్ పోషించిన పాత్రపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఆమెకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు కథకు పెద్దగా ఉపయోగపడలేదని, కొన్ని సన్నివేశాలు అనవసరంగా, అసభ్యంగా అనిపించాయని పలువురు ప్రేక్షకులు అభిప్రాయపడ్డారు. దీంతో జాన్వీ పాత్ర సినిమా విడుదల సమయంలో హాట్ టాపిక్‌గా మారింది.




# 'లెనిన్' విజయంతో కన్నీళ్లు పెట్టుకున్న అఖిల్..

నాగార్జున కాళ్లపై పడి ఆశీర్వాదం తీసుకున్న హీరో

అక్కినేని అఖిల్ నటించిన తాజా చిత్రం 'లెనిన్' ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. కెరీర్ ప్రారంభం నుంచి పలు చిత్రాల్లో నటించినప్పటికీ ఆశించిన స్థాయి విజయాన్ని అందుకోలేకపోయిన అఖిల్‌కు, ఈ సినిమా కొత్త ఆశలు నింపిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విడుదలకు ముందే మంచి అంచనాలు నెలకొన్న ఈ చిత్రం, విడుదల అనంతరం ప్రేక్షకుల నుంచి సానుకూల స్పందన అందుకుంటోంది. గ్రామీణ నేపథ్యంలో రూపొందిన యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన 'లెనిన్' కథ పరంగా సుపరిచితమైన అంశాలనే తీసుకున్నప్పటికీ, దర్శకుడు కథనాన్ని ఆసక్తికరమైన ట్విస్టులతో నడిపించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ప్రీ-ఇంటర్వెల్ ట్విస్ట్, సెకండాఫ్, క్లైమాక్స్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయని సినీ అభిమానులు చెబుతున్నారు.

# షూటింగ్‌లో గాయపడిన రాశీ ఖన్నా.. నొప్పిని భరిస్తూనే కీలక షెడ్యూల్ పూర్తి

టాలీవుడ్, బాలీవుడ్‌లో తనదైన గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రాశీ ఖన్నా షూటింగ్ సందర్భంగా గాయపడిన విషయం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్, నటి విద్యా బాలన్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు అనీస్ బజ్మీ తెరకెక్కిస్తున్న భారీ కామెడీ ఎంటర్‌టైనర్‌లో రాశీ ఖన్నా కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ప్రమాదంలో ఆమె గాయపడినప్పటికీ, ధైర్యంగా షూటింగ్ పూర్తి చేయడం విశేషంగా మారింది. తాజాగా ఈ విషయాన్ని రాశీ ఖన్నా స్వయంగా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంది. యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరుగుతున్న సమయంలో గాయపడినట్లు తెలిపిన ఆమె, శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ షూటింగ్‌ను మధ్యలో నిలిపివేయలేదని వెల్లడించింది. తన సినీ ప్రయాణంలో ఇదే అత్యంత కఠినమైన షూటింగ్ షెడ్యూల్ అని పేర్కొంది.





# ప్రమోషనల్ పోస్ట్‌కు పదిలక్షలు?

సినిమాల పరంగా విజయాలు తక్కువే అయినా అచ్చ తెలుగందం శ్రీలీల క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. అందుకు యూత్‌లో ఈ భామకున్న ఫాలోయింగ్‌ను కారణంగా చెప్పొచ్చు. చూడముచ్చటైన రూపలావణ్యం, చలాకీ నటనతో ఈ భామ కుర్రకారులో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఈ సొగసరి సినిమాల కంటే సోషల్‌మీడియా ద్వారానే భారీగా డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిసింది. శ్రీలీల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో 17 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఈ వేదికలో ఒక్క ప్రమోషనల్ పోస్ట్‌కు ఆమె 5 నుంచి 10 లక్షల వరకు ఛార్జ్ చేస్తున్నట్లు తెలిసింది. మొత్తంగా నెలరోజుల్లో దాదాపు 50 లక్షల వరకు ఈ భామ ఆర్జిస్తున్నదని ఇండస్ట్రీ ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నది.



# మళ్లీ పుట్టే ప్రేమ 'శ్రీశ్రీ'

మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ సినిమాలతో వరుసగా వందకోట్ల విజయాలను తెలుగులో అందుకున్న మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్.. మరో స్ట్రయిట్ ప్రేమకథతో మళ్లీ తెలుగు ప్రేక్షకుల్ని పలకరించబోతున్నారు. ఈ చిత్రం ద్వారా రవి నెలకుదితి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. పూజా హెగ్డే కథానాయిక. శ్రీలక్ష్మీవెంకటేశ్వర సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. శుక్రవారం నిర్మాతలు ఈ సినిమా టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. ఈ సినిమాకు 'శ్రీశ్రీ' అనే ఆహ్లాదకరమైన టైటిల్‌ని ఖరారు చేశారు. 'లవ్ విల్ స్పార్క్ అగైన్' అనేది ఉపశీర్షిక. కాంపౌండ్ వాల్‌పై కూర్చుని సరదాగా కబుర్లాడుకుంటున్న దుల్కర్ సల్మాన్, పూజాహెగ్డేలను ఈ పోస్టర్‌లో చూడొచ్చు. బ్లూ షర్ట్, గ్రే ట్రౌజర్, కళ్లద్దాలతో చిరునవ్వులు చిందిస్తూ దుల్కర్ కనిపిస్తే, లైట్ బ్లూ సల్వార్ సూట్‌లో అతని వైపు చూసి మనసారా నవ్వుతూ పూజా హెగ్డే కనిపిస్తున్నది. ఇద్దరూ క్లాస్‌మేట్స్ అని పోస్టర్ చెబుతున్నది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ ప్రేమకథకి కెమెరా: అనయ్ ఓం గోస్వామి, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, సహనిర్మాత: ఇషాన్ సక్సేనా



# ఆరోగ్యమే అసలైన ఆస్తి.. ప్రతిరోజూ వ్యాయామం చేయాలి!

అర్జున్ సమాచారం
ఎడిటర్ లింగం రాజయ్య పిలుపు..



అర్జున్ సమాచారం
ఎడిటర్ లింగం రాజయ్య

**అర్జున్ సమాచారం జులై 11 మంచిర్యాల ప్రతినిధి:**

మంచిర్యాల: ఆరోగ్యవంతమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అర్జున్ సమాచారం ఎడిటర్ లింగం రాజయ్య పిలుపునిచ్చారు. మారుతున్న జీవనశైలిలో శారీరక శ్రమ తగ్గిపోవడంతో మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, ఊబకాయం వంటి సమస్యలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు నడక, యోగా, పరుగు, సైక్లింగ్ వంటి వ్యాయామాలు చేయడం ద్వారా శరీరానికి చురుకుదనం లభించడంతో పాటు మానసిక ప్రశాంతత కూడా కలుగుతుందని తెలిపారు. వ్యాయామం రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వ్యాయామాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, టెలివిజన్‌ల ముందు ఎక్కువ సమయం గడపకుండా శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. "ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుంది.. సమాజం అభివృద్ధి చెందుతుంది" అని పేర్కొంటూ, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని లింగం రాజయ్య విజ్ఞప్తి చేశారు.

# జిల్లా పెయింటర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**పెద్దపల్లి.( అర్జున్ సమాచారం ప్రతినిధి )**

: పెద్దపల్లి జిల్లా పెయింటర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలో నియామకం చేసుకున్నారు. ఇందులో గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, జిల్లా అధ్యక్షులుగా నాంసాని నర్సయ్య, ఉ పాధ్యక్షులుగా దావల్ల రవి,అరికోల్ల వెంకటేష్, బండారి శ్రీనివాస్, సెక్రటరీగా మినుముల సది, క్యాషియర్లు గా చంద్రగిరి సుమన్, పల్లె విజయ్, సలహాదారులుగా మెంగని నాగరాజు, తాడం ప్రసాద్, గడ్డం శంకర్, గరిగంటి రాజేందర్, మహ్మద్ తాజ్, ఆర్గనైజర్లుగా శనిగరం నాగరాజు, గడ్డం లక్ష్మణ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు నాంసాని నర్సయ్య మాట్లాడుతూ ఇన్నేళ్ల తర్వాత పెయింటర్లం దరూ ఏకతాటిపైకి రావడం గర్వకారణమని, భవన నిర్మాణ రంగ కార్మికులంతా అన్నదమ్ముల్లా ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తమ వృత్తికి, ఇంటి యజమా నులకు తగిన గౌరవాన్ని ఇస్తూనే, సభ్యుల సమస్యల పరిష్కారానికి, సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నా రు. అనంతరం ముఖ్యఅతిథి గా హాజరైన మార్బుల్ అండ్ టైల్స్



అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి రవి నూతన కమిటీని సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ,ఈ ఐక్యత భవిష్యత్తులో పెయింటర్ల హక్కుల సాధనకు,అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటర్లు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకు ఎంపీ వంశీకృష్ణ క్షేత్రస్థాయిలో కృషి





**ఉపశీర్షిక: తాండూర్‌లో ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు నింపిన ఎంపీ.. ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు.**

**అర్జున్ సమాచారం జులై 11 మంచిర్యాల ప్రతినిధి:**

బెల్లంపల్లి:ప్రజాస్వామ్యానికి ఓటే బలమనే లక్ష్యంతో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తాండూర్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో పాల్గొన్నారు. ప్రజల ఇళ్లకు వెళ్లి వారి వివరాలను స్వయంగా నమోదు చేస్తూ దరఖాస్తులను నింపారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైందని, అర్హత ఉన్న ఒక్కరి పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు.ఆ తర్వాత సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ, అక్కడ నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రతి చిన్నారికి పోలియో నివారణ చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే తన లక్ష్యమని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ పారదర్శకంగా, న్యాయబద్ధంగా కొనసాగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

# సిద్దిపేట ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి ప్రజల కంటికి రక్షణ కవచం..మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట(అర్జున్ సమాచారం ప్రతినిధి )**



హరీష్ రావు మాట్లాడుతూ ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి ని సద్వినియోగం చేసుకోవాలిప్రజల సంపూర్ణ ఆరోగ్యమే నిజమైన అభివృద్ధి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ఎల్వి ప్రసాద్ సేవలు అందించాం.డ్రైవర్లు కంటి పరీక్షలు చేపించుకోవాలిఉచితంగా కంటి పరీక్షలు, అద్దాలు ఇప్పించే బాధ్యత నాదిసిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నాం.సిద్దిపేట క్యాంపు కార్యాలయం లో ఆటో ఎలక్ట్రీకల్ అసోసియేషన్ వారికి ఉచితంగా కంటి పరీక్షలుపాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో ఆటో ఎలెక్ట్రికల్ అసోసియేషన్ వారికి ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యం తో ఉచితంగా కంటి పరీక్షల కార్యక్రమం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సిద్దిపేట జిల్లా కు చెందిన పేద ప్రజలకు కంటి పరీక్షలు, అవసరమైన ఆపరేషన్లు పూర్తిగా ఉచితంగా నిర్వహించాలని ఉద్దేశ్యం తో సిద్దిపేట లో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ని ఏర్పాటు చేసుకున్నామని ఆర్థికంగా సామర్థ్యం ఉన్నవారు చెల్లించవచ్చు, కానీ పేదలకు మాత్రం ఎలాంటి భారం లేకుండా చికిత్స అందించేందుకు ఆసుపత్రి ఎంతో ఉపయోగ పడుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. హైదరాబాద్‌కు వెళ్లే స్తోమత లేని ఎంతో మంది మన మధ్య ఉన్నారు. అలాంటి వారికి ఇక్కడే నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ఈ కేంద్రం ప్రారంభించిన ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే అనేక మందికి చికిత్సలు, ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. ముఖ్యంగా మోటార్‌బైక్, బస్సు డ్రైవర్లు, మెకానిక్‌లు, ఎలక్ట్రిషియన్‌లు వంటి వృత్తుల వారికీ ఈ సేవలు ఎంతోఉపయోగ పడుతున్నాయి.40 ఏళ్ల వయస్సు దాటిన తర్వాత చాలామందికి కంటి సమస్యలు వస్తుంటాయి. కానీ చాలా మంది పరీక్షలు చేయించుకోవడాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. అందుకే ప్రతి ఒక్కరూ తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి.

# శ్రీ ఆదివాహ స్వామి దర్శనం పూర్వజన్మ సుకృతం: కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జులై 11:**


కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివాహ స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని కరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన శ్రీ ఆదివాహ స్వామిని దర్శించుకోగా వేద పండితులు మంత్రోచ్చారణలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ కార్యనిర్వహణాధికారి కొసన కాంతారెడ్డి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు తీగల రాజయ్య, చాట్ల రాయమల్లు, కొంతం శ్రీనివాస్, బర్ల సది, బొజ్జ సతీష్, ఆలయ అర్చకులు రామానుజన్ తదితరులు పాల్గొన్నారు.



# 3వ డివిజన్ ఓటర్ లకు సర్ ప్రక్రియపై అవగాహన కల్పించిన కార్పొరేటర్ పత్తి ప్రకృతి

**మంచిర్యాల జిల్లా ప్రతి నిధి(అర్జున్ సమాచారం), జులై 11:**

మంచిర్యాల పట్టణంలోని 3వ డివిజన్ కృష్ణ కాలనీలో ప్రభుత్వం చేపట్టిన సర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు కార్పొరేటర్ పత్తి ప్రకృతి విశేష కృషి చేస్తున్నారు. సర్ ఫారమ్‌లను ఎలా నింపాలి, వాటిని సమర్పించే విధానంపై ప్రతిరోజూ కాలనీ వాసులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా సహాయపడుతున్నారు.డివిజన్‌లోని ప్రజలందరూ బాధ్యతగా సర్ ఫారం లు నింపి ఓటును కాపాడుకోవాలని కోరారు.?అంతేకాకుండా సర్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమంలో కార్పొరేటర్ పత్తి ప్రకృతి మాట్లాడుతూ, ప్రజలందరికీ సర్ ఫారాలు చేరేలా, వాటిని ఓటర్ లు నింపి తిరిగి బిఎల్ఓ లకు ఇచ్చేలా తాము చేస్తున్న ప్రయత్నాలను,సర్ ఫారమ్‌లు నింపే పూర్తి ప్రక్రియను ఎంఎల్ఎ ప్రేమ్ సాగర్ కి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మున్సిపల్ మేయర్ ధరణి మధు తో పాటు అన్ని డివిజన్ ల కార్పొరేటర్ లు ,ప్రజలు హాజరయ్యారు.





Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.